పాలస్తీనా పొలికేక
రచన … శక్తి

కారే కన్నీళ్ళతో

పాలస్తీనా పొలికేక

గుండె గాయాలతో గాజా

నెత్తుటి నెలవంక

నీ వూళ్ళో నువ్వే పరాయివి

నీ దేశంలో నువు విదేశీవి

సర్వం కోల్పోయి అనాధవి

స్వేచ్ఛ కోరిన ఆజాదివీ

పాలస్తీనా పొలికేక

కారే కన్నీళ్ళతో

పాలస్తీనా పొలికేక

కారే కన్నీళ్ళతో

ద్వేషం రచించే వ్యూహాలు

కూలిన స్వప్నం శిధిలాలు

జాలి కరుణ లేని పశువులు

చిన్ని కూనలే యజ్ఞం సమిధలు

గుండె గాయాలతో

గాజా నెత్తుటి నెలవంక

కారే కన్నీళ్ళతో

పాలస్తీనా పొలికేక

ఒట్టోమన్ రాజ్యం ఆధిపత్యాన్ని

సవాల్ చేసిన అరబ్బు జాతుల

కుట్రలు చేసి కూడగట్టుకుని

బ్రిటిష్ ఫ్రెంచ్ సామ్రాజ్యాలు

యూదుల బ్యాంకులో డబ్బుల కోసం

రహస్య ఒప్పందాలు చేసుకుని

అరబ్బు జాతిని మోసం చేసి

ముక్కలు కోసి పంచుకున్నారు

ఆయిల్ బావుల మధ్య తూర్పులో

ప్రపంచ పోలీసు వేసిన పాగా

సైతాన్ రాజ్యం సృష్టించి

ఇజ్రాయిల్ పేరుతో దగా దగా

కారే కన్నీళ్ళతో

పాలస్తీనా పొలికేక

గుండె గాయాలతో గాజా

నెత్తుటి నెలవంక

జెరికో జెరికో తొలి మానవుల విశ్రాంత గ్రామం

గోబాకిలి టెపె పదివేల ఏళ్ల స్మారక చిహ్నం

మృత సముద్రం ఉప్పు మేటలు
మట్టి పలకల మహా గ్రంథాలు

జీసస్ నడిచిన నేల

ప్రవక్త విహార లీల

జరాతుష్ట్ర మని బుద్ధ

అబ్రాహం యెహోవా హేల

జెరూసలేం ఎన్నో ధర్మాల కార్య క్షేత్రం

జెరూసలేం ఎన్నో మతాల పుణ్యక్షేత్రం

అస్సీరియా మెసపటోమియా

అరేబియా నైలు నది తుర్కి

మూడు ఖండాలు కలిపిన కేంద్రం

వేల సంస్కృతుల సంగమ ప్రాంతం

చరిత ఇచ్చిందిలే
పాలస్తీనా నజరానా..

భవిత ఇస్తుందిలే
పోరాటాల ఫర్మానా..
గాజా కడుతుందిలే
మీ హింసకు సమాధి
ఆలివ్ మొక్కల్ని నాటి
తెస్తుంది ప్రశాంతి
గాజా కడుతుందిలే
మీ హింసకు సమాధి

రచన … శక్తి
19/10/2023